Namasthe Telangana Dt 21/10/17

# వేగంగా 'ఆరాంఘర్' పనులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో సైనికుల ఆరాంఘర్ (విశ్రాంత భవనం) నిర్మాణాన్ని వేగంగా పూర్తిచేయాలని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్, రక్షణశాఖ అధికారులు నిర్ణయించారు. ఈమేరకు శుక్రవారం రక్షణశాఖ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సబ్‌ఏరియా మేజర్ జనరల్ ఎన్ శ్రీనివాసరావు, మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డితో సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు.